# టుడే వినోదం



## స్పెషల్ షోకు అనుమతి..

తలైవా రజనీకాంత్ ఆగస్ట్ 14న 'కూలీ' సినిమాతో ప్రేక్షకులకు ముందుకు రానున్నారు. ఇప్పటికే ఇతర రాష్ట్రాల్లో ఆన్‌లైన్ బుకింగ్ ఓపెన్ కాగా, తెలుగు రాష్ట్రాల్లో తాజాగా విడుదల చేశారు. మంగళవారం సాయంత్రం నుంచి టికెట్స్ అందుబాటులోకి వచ్చాయి. 'కూలీ' సినిమా విడుదల రోజు అదనపు షోకు ఉదయం 5 గంట ఏపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మరోవైపు, సింగిల్స్ స్క్రీన్స్ లో జీఎస్టీతో కలిపి రూ. 75, మల్టీప్లెక్స్‌ల్లో రూ. 100 పెంచుకునేందుకు వెసులుబాటు కల్పించింది. ఆగస్టు 14 నుంచి ఆగస్టు 23 వరకూ ఈ ధరలు అమల్లో ఉంటాయి. యువ హీరోలతో పోటీ పడుతూ సినిమాలు చేస్తున్నారు రజనీకాంత్. కూలీ విడుదల కానుండగా, మరో వైపు 'జైలర్ 2' షూటింగ్ జరుగుతోంది. అయితే తాజాగా ఆయన మరో కథకు ఓకే చెప్పారని తెలిసింది. నటుడు, దర్శకుడు ఎం.శశి కుమార్ ఇటీవల రజనీకాంత్ ని కలిసి ఓ కథ చెప్పారని, ఈ ప్రాజెక్ట్ దాదాపు ఖాయమని కోలీవుడ్ మీడియా చెబుతోంది. శశి కుమార్ ఇటీవల 'టూరిస్ట్ ఫ్యామిలీ' సినిమాలో ప్రధాన పాత్ర పోషించారు. నటుడిగా చేస్తూనే దర్శకత్వం కూడా చేస్తుంటారు. ఇప్పుడు రజనీకాంత్‌ని డైరెక్ట్ చేయాలన్నది శశికుమార్ కల. అందుకోసం కొన్నాళ్లుగా స్క్రిప్ట్ పై వర్క్ చేస్తున్నారు. 'టూరిస్ట్ ఫ్యామిలీ' తర్వాత హీరోగా అవకాశాలు వస్తున్నా.. వాటిని పక్కన పెట్టి రజనీకాంత్ కోసం కథపై ఫోకస్ చేస్తున్నారు. ఇప్పుడు ఆ పనులు ఓ కొలిక్కి వచ్చినట్టు తెలిసింది. రజనీని కలిసి కథ వినిపించడం, అది రజనీకి నచ్చడంతో ఈ సినిమాకి గ్రీన్ సిగ్నల్ దొరికింది. రజనీ మరిన్ని కథలు విన్నారు. జైలర్ తర్వాత ఏ సినిమా చేస్తారన్నది తెలియాల్సి ఉంది.



## నాని సరసన మరోసారి లేడీ పవర్ స్టార్..



న్యాచురల్ స్టార్ నాని ప్రస్తుతం డిఫరెంట్ కథలను ఎంచుకొని టాప్ హీరోగా కొనసాగుతున్నాడు. ఒకప్పుడు పక్కింటి కుర్రాడిలా లవ్ స్టోరీస్ తో మంచి విజయాలను అందుకున్న నాని.. ఇప్పుడు మాస్ హీరోగా మారడానికి కష్టపడుతున్నాడు. ప్రస్తుతం నాని నటిస్తున్న చిత్రాల్లో ది ప్యారడైజ్ ఒకటి. ఇది కాకుండా మరో రెండు సినిమాలు లైన్లో ఉన్నాయి. అందులో ఒకటి శేఖర్ కమ్ముల సినిమా. కుబేర తరువాత శేఖర్ కమ్ముల – నాని కాంబోలో ఒకసినిమా తెరకెక్కుతోందని వార్తలు వినిపిస్తున్నాయి. %ఇప్పటివరకు నాని – శేఖర్ కమ్ముల కాంబోలో ఒక్క సినిమా రాలేదు. ఇక ఇప్పుడు ఈ న్యాచురల్ స్టార్స్ కాంబోలో ఒక సినిమా వస్తుంది అనేసరికి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఇదే విశేషం అనుకుంటే.. ఈ సినిమాలో నాని సరసన సాయిపల్లవి నటిస్తుందట. అవును.. ఇప్పటికే వీరిద్దరి కాంబోలో రెండు సినిమాలు వచ్చాయి. మిడిల్ క్లాస్ అబ్బాయి, శ్యామ్ సింగరాయ్ సినిమాల్లో వీరు నటించారు. ఇక ఇప్పుడు ముచ్చటగా మూడోసారి ఈ జంట శేఖర్ కమ్ముల సినిమాలో నటిస్తున్నారు.

## బాహుబలి టీజర్ రెడీ.. వచ్చేది ఎప్పుడంటే..





'బాహుబలి: ది బిగినింగ్', 'బాహుబలి: ది కంక్లూజన్'.. ఈ రెండు చిత్రాలు సాధించిన విజయం గురించి ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు సినిమా సత్తా చాటిన చిత్రాలివి. బాహుబలి విడుదలై పదేళ్లు గడిచిన సందర్భంగా 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో రెండు భాగాలను ఓ సినిమాగా విడుదల చేయనున్నట్లు రాజమౌళి ప్రకటించారు. దీనికి సంబంధించిన టీజర్ సిద్ధమైంది. ప్రస్తుతం రాజమౌళి మహేష్ బాబు హీరోగా తెరకెక్కిస్తున్న పాన్ వరల్డ్ గ్లోబ్ ట్రాట్ సినిమా పనుల్లో బిజీగా ఉన్నారు. మరో వైపు 'బాహుబలి: ది ఎపిక్' ఎడిటింగ్ వర్క్స్ సైతం చూస్తున్నారు. ఆ పనులు తుది దశలో ఉన్నాయి. టీజర్ కూడా రెడీ చేశారని తెలిసింది. %హృతిక్ రోషన్, తారక్ హీరోలుగా నటించిన 'వార్ 2' ఆగస్టు 14న విడుదల అవుతుంది. అదే రోజున సూపర్‌స్టార్ రజనీకాంత్, కింగ్ అక్కినేని నాగార్జున, బాలీవుడ్ మిస్టర్ మిస్టర్ పెర్‌ఫెక్ట్ ఆమిర్ ఖాన్ నటించిన 'కూలీ' కూడా రిలీజ్ అవుతోంది. ఆ రెండు సినిమాలతో 'బాహుబలి: ది ఎపిక్' టీజర్ విడుదల చేయనున్నట్లు తెలిసింది. ఇక 'బాహుబలి: ది ఎపిక్' చిత్రాన్ని అక్టోబర్ 31న థియేటర్స్‌లో విడుదల చేయనున్నారు. అయితే రెండు చిత్రాలను ఒకటిగా చేయడంలో రాజమౌళి ఏయే సన్నివేశాలను కట్ చేస్తారు? ఎంత నిడివితో విడుదల చేస్తారనేది ఇప్పుడు ఆసక్తికర విషయం. గత ఏడాదిన్నరగా రీ రిలీజ్‌ల ట్రెండ్‌ను చూస్తున్నాం. అయితే రాజమౌళి మరో కొత్త విధానానికి రూట్ వేశారు. రెండు భాగాలను ఒకటిగా చేసే ట్రెండ్ స్టార్ట్ చేశారు.

## ఆగిపోయిన డైరెక్షన్ డెబ్యూ మూవీ




దాదాసాహేబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, స్వర్గీయ అక్కినేని నాగేశ్వరరావు నట వారసత్వాన్ని సినిమా రంగంలో కొనసాగిస్తున్న వ్యక్తి ఆయన రెండో కొడుకు నాగార్జున. అక్కినేని పెద్ద కొడుకు వెంకట్ చాలా కాలం అన్నపూర్ణ స్టూడియోస్ వ్యవహారాలతో పాటు, ఆ బ్యానర్ లో తీసిన సినిమాల నిర్మాణ వ్యవహారాలను చూసేవారు. ఆ తర్వాత నిదానంగా చిత్రసీమకు దూరమయ్యారు. ఇప్పుడు స్టూడియో నిర్వహణ బాధ్యత కూడా అక్కినేని నాగార్జునే చూసుకుంటున్నారు. నటుడు కావాలన్నది నాగార్జున కోరిక. అది నెరవేర్చుకున్నారు. అయితే అక్కినేని వెంకట్ కు నిర్మాతగా వ్యవహరిస్తూనే దర్శకుడు కావాలనే కోరిక ఉండేదట%అక్కినేని వెంకట్ దర్శకుడిగా ఓ సినిమా కూడా ప్రారంభించారని, దానికి మాటల రచయితగా తాను వర్క్ చేశానని రాజసింహా తెలిపారు. దాదాపు 60 సినిమాలకు రచయితగా పనిచేసిన రాజసింహా తడినాడ 'ఒక్క అమ్మాయి తప్ప' సినిమాకు దర్శకత్వం కూడా వహించారు. ఆ తర్వాత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారు.

## ప్రపంచానికి తెలియాల్సిన కథ



సత్యదేవ్ కథానాయకుడిగా 'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమామహేశ్వర ఉగ్రరూపస్య' ఫేమ్ వెంకటేశ్ మహా తెరకెక్కిస్తున్న చిత్రం 'రావుబహదూర్'. మహేశ్‌బాబు, నమ్రత శిరోద్కర్ సమర్పణలో చింతా గోపాలకృష్ణా రెడ్డి, అనురాగ్ రెడ్డి, శరత్‌చంద్ర నిర్మిస్తున్నారు. మంగళవారం ఈ సినిమా ఫస్ట్ లుక్‌పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. రాజవంశం నేపథ్యంలో సాగే సైకలాజికల్ డ్రామాగా సినిమా ఉండనుంది. ఈ సందర్భంగా దర్శకుడు వెంకటేశ్ మహా మాట్లాడుతూ ''ప్రపంచానికి తెలియవాల్సిన తెలుగువారి కథ ఇది' అని అన్నారు. 'ఓ నటుడిగా ఇలాంటి పాత్రను పోషిస్తుండడం అదృష్టంగా భావిస్తున్నాను' అని హీరో సత్యదేవ్ అన్నారు.

## కనీసం కాల్ లేదు.. కలవలేదు.. కష్టాన్ని అర్థం చేసుకుని..




ఫిదా సినిమాలో సాయిపల్లవి స్నేహితురాలిగా కనిపించి మెప్పించారు గాయత్రి గుప్తా. తదుపరి పలు చిత్రాల్లో నటించినా అంతగా గుర్తింపు రాలేదు. ఆ తర్వాత మీటూ, క్యాస్టింగ్ కౌచ్ అంటూ గొంతెత్తడంతో అవకాశాలు దూరమయ్యాయి. దాంతో ఇబ్బందులకు గురైంది. మరో పక్క తల్లిదండ్రులతో సమస్యలు, ఇష్టం లేని పెళ్లి మొత్తం కెరీర్ తారుమారు అయిపోయింది. మరో పక్క ఆటో ఇమ్యూన్ డిసీజ్ బారిన పడింది. ట్రీట్మెంట్ కోసం చాలా ఖర్చు పెట్టింది. చేతిలో చిల్ల గవ్వ లేకుండా పోయింది. రెంట్ కూడా కట్టుకోడానికి డబ్బుల్లేని దీనస్థితిలోకి వెళ్లిపోయిన సమయంలో ఫిదా సినిమాలో తన నటన నచ్చి స్నేహితుడైన సందీప్ రెడ్డి వంగాకు ఓ మెసేజ్ చేసిన సాయం కోరింది గాయత్రి గుప్తా. ఈ విషయాన్ని తాజాగా ఓ పోడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. %"చాలా క్లిష్టమైన స్థితిలో స్నేహితుడైన సందీప్‌రెడ్డి వంగాకు ఓ మెసేజ్‌లో నా కష్టాన్ని చెప్పాను. ట్రీట్‌మెంట్‌కు మనీ కావాలని అడిగా. వెంటనే రిపోర్ట్, ట్రీట్‌మెంట్‌కు ఎంత ఖర్చు అవుతుందో పెట్టమన్నాడు. నేను పీపీటీ చేసి పంపించాను. కలవలేదు, కాల్ చేయలేదు. వారం రోజుల్లో ఐదున్నర లక్షలు ట్రాన్స్‌ఫర్ చేశాడు. అలా నేను అనారోగ్యం నుంచి బయటపడ్డాను" అని చెప్పింది గాయత్రి గుప్తా. సందీప్ మంచితనాన్ని తెలుసుకున్న నెటిజన్లు, అభిమానులు సందీప్ రెడ్డి వంగాను ప్రశంసిస్తున్నారు.

